భక్తజనసంద్రంగా తిరుమల

తిరుమల, నవంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:
వరుస సెలవులు,వారాంతం కలసి రావడంతో తిరుమల కొండపై భక్తులకు దర్శన కష్టాలు తప్పడంలేదు. ఆదివారం కూడా కొండపై 1.20లక్షలమంది భక్తులు ఉన్నారు. కొండ పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. కిలోమీటర్లు క్యూలలలో, గంటలతరబడి నిరీక్షణ తప్పడంలేదు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శిల్పారామంలో విషాదం

క్రాస్ వీల్ విరిగి మహిళ మృతి, మరో మహిళ తీవ్ర గాయాలు

తిరుచానూరు, నవంబర్ 3, ప్రభాతవార్త
తిరుచానూరు సమీపాన శిల్పారామంలో ఒక మహిళ వినోదం కోసం వెళ్లి విగతజీవిగా మారడంతో విషాదం చోటు చేసుకుంది. తిరుపతి శిల్పారామంలో ఆదివారం మధ్యాహ్నం పెనుప్రమాదం చోటు చేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ సమాచారం మేరకు తిరుపతి సుబ్బారాయుడు కాలనీకి చెందిన మిత్రులు లోకేశ్వరి (25) గృహిణి, గౌతమి (18) విద్యార్థి ఆదివారం కావడంతో సరదాగా వినోదం కోసం శిల్పారామం సందర్శించారు. అక్కడ అనేకి వినోద పరికరాలు పర్యాటకులను ఆకర్షించేవి ఈ క్రమంలో క్రాస్ వీల్‌లో ఒక్కరు మాత్రమే కుర్చునే కుర్చిలో ఇరువురు కూర్చోవడంతో కుర్చి జాయింట్ విరిగి క్రింద పడిపోయారు. ఇందులో లోకేశ్వరి అక్కడికక్కడే మృతి చెందగా గౌతమి తీవ్ర గాయాలతో ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతున్నారు. తిరుచానూరు పోలీసులు మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. తీవ్ర గాయాలు పాలైన విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం నిర్వాహుణి నిర్లక్ష్యం స్పష్టంగా కానపడటంతో తిరుచానూరు సిఐ నిర్వాహకుడు ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకుని సంబంధిత కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

నిర్వాహుణి నిర్లక్ష్యం

ఆదివారం వినోదం కోసం వచ్చిన మహిళ మృతిచెందడంలో నిర్వాహుణి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రధానంగా ఆదివారం కావడంలో తిరుపతి పరసర గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం సాధారణమే. శిల్పారాయం అనగా గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేది. హస్త కళలు హస్తకళా విక్రయశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ వాతావరణం ఆహ్లాదకరంగా వుండేది. అయితే ప్రతి సంవత్సరం శిల్పారామంలో పర్యాటకులు పెరుగుతున్న తరుణంలో అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సందర్శకుల వినోదానికి అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో భాగంగా వినోద సామాగ్రితో నిర్వాహకులు పలు రాజకీయ నాయకుల సిఫార్సుతో తమ వ్యాపారాలను విస్తరించారు. నిర్వాహకులు గతంలో సందర్శకులు వద్ద అధిక రుసుములు వసూలు చేసేవారని పర్యాటకులు వాపోయారు. వినోద పరికరాలలో పరిమితి మించి ఎక్కువ సభ్యులు ఎక్కించేవారు. తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ దనాన్ని ఆర్జించేవారు. ఇది ఇలా ఉండగా వినోద సామాగ్రి పూర్తిగా నాసిరకం కావడం, గతంలో వర్షాలు కురవడంతో జాయింట్ వీల్, క్రాస్ వీల్ తదితర ఇసుప పరికరాలు జాయింట్ల వద్ద తుప్పు పట్టడం కూడా కారణంగా తెలుస్తున్నది. అధికారి పర్యవేక్షణ నిర్లక్ష్యం ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఇకనైనా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమూల మార్పులు చేపట్టవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చిన్నారిపై జరిగిన సంఘటన
దురదృష్టకరం

రూ.10 లక్షల చెక్కు అందజేసిన హోంమంత్రి అనిత
కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
గంజాయిని పూర్తిగా అరికట్టడానికి నార్కోటిక్ వింగ్

చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి అనిత, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

వడమాలపేట, నవంబరు 3 ప్రభాతవార్త:
చిన్నారిపై జరిగిన సంఘటన దురదృష్టకరమని బాధిత తల్లిదండ్రులను క్షమాపణ అడిగానని హోంమంత్రిగా వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలం ఏఎంపురం ఎస్టీ కాలనీకి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని బిడ్డను తీసుకురాలేకపోయినా మీకుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హంతకుడికి కచ్చితంగా రెండు, మూడు నెలలలోనే శిక్ష పడుతుందని ధైర్యం చెప్పారు. పది వరకు చదువుకున్న పాప తండ్రి మధు ఏదైనా చిన్న ఉద్యోగం ఇప్పించామని కోరగా ఎంపీ డి.ప్రసాదరావు హామీ ఇచ్చారు. అలాగే ఎస్టీ కాలనీ ఇల్లు మంజూరు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం హోంమంత్రి మీడియాతో మట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలాంటి హత్యాచారాలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యాచారాలు జరిగాయి. అప్పుడు రాని వారు అందరూ నేడు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరైనది కాదని దేవుడు కూడా ఇలాంటి వారిని క్షమించడన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాలు నిర్వీర్యం చేసి గంజాయి, నకిలీ మద్యం విచ్చల విడిగా యువతకు అలవాటు అయ్యేలా చేశారని దాని పర్యవశానమే ఇలాంటి ఘటనలు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. మా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి గల ప్రభుత్వమని బాధితుల పక్షాన నిలబడడమే కాదు, ఎలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు అండగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సాధికారతకు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. గంజాయి సాగును అరికట్టి, గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నాం. నార్కోటిక్ వింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. గంజాయిపై ఉక్కుపాదం మోపి కట్టడి చేస్తున్నామని తెలిపారు. చిన్నారిపై అఘాయిత్యం బాధేసిందని చాక్లెట్ కొనిస్తానని తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం మరింత బాధించిందన్నారు. మద్యం మత్తులో నిందితుడు దారుణానికి ఒడిగట్టాడు బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఇలాంటి ఘటనను రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రతి ఆడబిడ్డను సొంత బిడ్డగా చూస్తున్నారని ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత జగన్‌కు లేదన్నారు. మద్యంపై రోజా చేస్తున్న రాద్ధాంతం హాస్యాస్పదమని, వైసీపీ హయాంలో నికిలీ మద్యం ఏరులై పారింది అప్పుడు రోజాకు కనిపించలేదా అని ప్రశ్నించారు. చిన్న పిల్లల మరణాలను వైసీపీ రాజకీయం చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, రెవెన్యూ, పోలీసు అధికారులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఆశ చావదు.. చింత తీరదు..!

కష్టాల కడలిలో మెట్ట రైతులు
తీవ్ర వర్షాభావంతో ఎండుతున్న ఎలిది పైర్లు

చిట్టమూరు మండలంలో ఎండుతున్న మెట్ట సాగు

చిట్టమూరు, నవంబర్ 3 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా పేరు ప్రఖ్యాతులు గడించేందుకు రైతుల కష్టం ఎంతో ఉందని చెప్పవచ్చు. కానీ, నేడు రాష్ట్రంలోని ప్రజలకు అన్నంపెట్టే రైతులు ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటూ సతమతం అవుతున్నారు. చిట్టమూరు మండల పరిధిలో విస్తారంగా 1918 ఎకరాల్లో ఎలిది పైర్లు సేద్యానికి మెట్ట రైతులు శ్రీకారంచుట్టారు. గత నెల రోజులుగా వరుణ దేవుడు కరుణించకపోవడం, వర్షాలు పడకపోవడంతో అప్పులు చేసి వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న రైతులు తీవ్ర కష్టనష్టాలు చవిచూడక తప్పడం లేదు. వేల రూపాయలు వెచ్చించి ఎన్నో ఆశలతో వ్యవసాయానికి శ్రీకారంచుట్టిన అన్నదాతలు ప్రస్తుతం వరుణుడి కరుణాకటాక్షాల కోసం నిత్యం ఎదురు చూపులు చూడక తప్పడం లేదు. యల్లసిరి, మొలకలపూడి, అరవపాలెం, యాకసిరి, బురదగాలి కొత్తపాలెం, కుమ్మరపాలెం, కలుగుర్తిపాడు, చిల్లమూరు, నార్తవరత్తూరు, కోగిలి, ఎల్లూరు, వెలిగాజులపల్లి, ఆరూరు, దరకాస్తు తదితర గ్రామాల్లో ఎలిది పైర్లు ఎండుముఖం పడుతున్నాయి. చిట్టమూరు మండల వ్యాప్తంగా సుమారు 20,800 ఎకరాల మాగాణిలో వరినాట్లు ఏటా సాగు చేస్తుండగా, సుమారు రెండువేల ఎకరాల్లో మెట్ట రైతులు కేవలం వర్షాధారంతో వరిపంటలు వేస్తున్నారు. పంట కాలంలో ఆఖరి తడి కోసమే ఎదురుచూసే మెట్ట రైతులు ప్రస్తుతం ప్రారంభదశలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఏదిఏమయినా వరుణుడి కరుణాకటాక్షాలు తప్ప మెట్ట రైతులను ఆదుకునే పరిస్థితులు దరిదాపుల్లో కనిపించడం లేదు.

అట్టహాసంగా భూమన ప్రమాణస్వీకారం

తిరుపతిరూరల్,నవంబర్ 3 ప్రభాతవార్త:
ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం తిరుపతిలో అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే వైసిపి ఆవిర్భవించిందని, జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ దిశగా అడుగులు వేసారని గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం వినూత్న దిశగా జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేసారని, పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో దాదాపు 130 హత్యాచారాలు, హత్యలు జరిగాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. వైసిపి పాలలో దిశ చట్టం, పాస్ట్రాక్ కోర్టులు తీసుకొచ్చి, తక్షణ న్యాయం జరిగేలా చూసారని గుర్తు చేసారు. పేద పిల్లలకు మంచి చదువు అందించాలనే సదుద్దేశంతో నాణ్యమైన విద్యను అందించటానికి నాడు-నేడు కార్యక్రమాన్ని తీసుకొచ్చి అభివృద్ధి చేసారని గుర్తు చేసారు. భూమన కరుణాకర్‌రెడ్డి సారధ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అన్ని సీట్లు గెలుపొందేలా చూడాలన్నారు. మదనపల్లిలో ఆర్డిఓ కార్యాలయం తగలబడితే డిజిపికి ప్రత్యేక హెలికాప్టర్ పంపారని, ఐదు నెలలు కాలంలో ఏమి పీకారని ప్రశ్నించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం చంద్రబాబు నాయుడు అబద్దపు ప్రచారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తిరుపతిరూప రేఖలు మార్చిన ఘనత కూడా భూమనదే అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు భ్రష్టుపట్టాయని, చంద్రబాబునాయుడు అమలు గాని హామీలు ఇచ్చి, మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని యం.వి.సతీష్‌రెడ్డి దుయ్యబట్టారు. రిషికొండ పరిసర ప్రాంతంలో రూ.400కోట్ల రుపాయాలతో అద్భుత కట్టడం కట్టారని, తమకోసం కాదని, ప్రభుత్వ అవసరాల మేరకే భవనాలు నిర్మించారని విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఓడించటానికి పులివర్తి నాని అంగబలం, ఆర్థిక బలం కలిగిన 25మంది ఏకమై సర్వశక్తులు ఒడ్డారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే విజయం వైసిపిదే అని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా, టిటిడి చైర్మెన్‌గా విస్తృతమైన సేవలు అందించారన్నారు. రాయలసీమ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఐదేళ్ళు పాలించాల్సి నాయకులకు జమిలి ఎన్నికలలో ప్రజలే బుద్ధి చేప్తారన్నారు. రెడ్‌బుక్ చూసి మా ఇంట్లో కుక్క కూడా భయపడదని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవ చేసారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు కన్నా..కీడు ఎక్కువ జరుగుతుందన్నారు. చిన్న బిడ్డల నుండి పెద్దవారి వరకు మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భూమన కరుణాకర్‌రెడ్డి సారధ్యంలో బలపడుతుందన్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ ఈవిఎం ప్రొడక్షన్స్‌తో కూటమి సర్కార్ ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వంలో దోచుకోవడం... దాచుకోవడమే తప్ప ప్రజా సంక్షేమం గురించి, ఇచ్చిన హామీలు గురించి గానీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. భూమన సారధ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసిపి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టికి పూర్వవైభవం తీసుకురావటానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ సర్వేలతో కాలం వెల్లబుచ్చకుండా పార్టీ క్యాడర్‌ను బలపరిచేలా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. తిరుపతి ఎంపి గురుమూర్తి, మేయర్ డాక్టర్ శిరీష, మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీనివాసులు, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైసిపి నేత నూకతోటి రాజేష్, విజయానందరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమ్మణ్ణి ఆశీస్సులు ఎవరికో..?

- ఛైర్మన్ పదవి కోసం ఆశావహుల పోటాపోటీ

సూళ్లూరుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలో అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవి కోసం ఆశావహుల్లో పోటీ ప్రారంభమైంది. ప్రస్తుతం దేవస్థానం పాలక మండలికి ఛైర్మన్లను నామినేట్ చేస్తూ ప్రభుత్వం ముందుగా టిటిడికి నూతన పాలక వర్గాన్ని ప్రకటించడంతో శ్రీచెంగాళమ్మ ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటుకు త్వరలోనే ప్రభుత్వం జీఓ జారీ చేయనుందనే ప్రచారం ఊపందుకుంది. దీంతో ఆశావహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. సూళ్లూరుపేటలో శ్రీచెంగాళమ్మ దేవస్థానంతో పాటు నామినేటెడ్ పదవుల్లో భాగంగా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్, శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్, శ్రీబాలాంజనేయస్వామి దేవస్థానం ఛైర్మన్ పదవులు ఉన్నాయి. ఇందులో ప్రాధాన్యతగా శ్రీచెంగాళమ్మ ట్రస్టుబోర్డు ఛైర్మన్, ఎఎంసి ఛైర్మన్‌లను మాత్రం ముందు వరుసలో ఉంటున్నాయి. వీటిని దక్కించుకునేందుకు అధికార పార్టీలోని నేతలు పావులు కదుపుతున్నారు. ఈ ప్రాంతంలో కీలకంగా వ్యవహరించే ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, ఆయనతో పాటు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆశీస్సులు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు బిజెపి, జనసేన పార్టీలకు ట్రస్టుబోర్డు పదవుల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వీరు కూడా తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి బిజెపిలో కీలకపాత్ర వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం ఆశావహులు నేతలను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎఎంసి ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి ఎన్నడూ లేనివిధంగా తనకు చివరి అవకాశంగా చెంగాళమ్మ ట్రస్టుబోర్డు ఛైర్మన్ పదవిని కట్టబెట్టాలని పార్టీ నేతలను కోరుతున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఆయన సామాజికవర్గానికి సంబంధించి అటు కొండేపాటి, ఇటు నెలవల వారితో సఖ్యతగా ఉండే వారు లేకపోవడంతో ఈయనకు కొంతవరకు లైన్ క్లియర్ అయినట్లు కనబడుతుంది. ఈ మధ్యలో ఇదే సామాజిక వర్గానికి చెందిన దువ్వూరు బాలచంద్రారెడ్డి పార్టీలో చేరి తిరిగి చెంగాళమ్మ ట్రస్టుబోర్డు పదవిని తన భార్యకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ, ప్రయత్నాలు సానుకూల ఫలితాలివ్వలేదు. దీంతో ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన వాయిదా పడింది. అలాగే చెంగాళమ్మ మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు, ప్రస్తుత పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ చెంగాళమ్మ ట్రస్టుబోర్డు పదవిపై ఆసక్తి కనబరుస్తున్నారు. పార్టీ అధినేతలు తాను ఎన్నికల్లో శ్రమించి పనిచేయడం, గత కొన్నేళ్లుగా పార్టీకి నమ్మినబంటుగా ఉంటూ సేవలు అందిస్తుండటంతో ఇందుకు తగ్గట్టుగా రెండు పర్యాయాలు చెంగాళమ్మ ట్రస్టుబోర్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం ఆయనకు ప్లస్‌గా ఉండటంతో పార్టీ నేతలు తనకు న్యాయం చేస్తారన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న వేనాటి కుటుంబం నుంచి ట్రస్టుబోర్డు ఛైర్మన్ పదవి కావాలని వారు గట్టిగా పట్టుపడుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే దివంగత వేనాటి మునిరెడ్డి తనయుడు వేనాటి సురేష్‌రెడ్డికి పదవి ఇవ్వాలన్న డిమాండ్‌ను వారు పార్టీ అగ్రనేతలకు వివరించినట్లు తెలిసింది. కాగా, ప్రస్తుతం వేనాటి సతీష్‌రెడ్డి పార్టీలో కీలకనేతగా కొనసాగుతున్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థి ఎంపికలో కొంత విభేదాలు చోటుచేసుకోవడంతో స్థానికంగా గెలిచిన ఎమ్మెల్యేతో ఆయన అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే కొండేపాటితోను వీరి సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. కానీ, ఇవన్నీ తమకు అడ్డు రావని పార్టీ కోసం పనిచేసిన తమకు అధిష్టానం వద్ద గుర్తింపు ఉండటంతో పదవి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని వేనాటి వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. మొత్తంమీద అమ్మణ్ణి ఆశీస్సులు ఎవరికి ఉంటాయో, ఎవరిని తన సేవకు నియమించుకుంటుందో శ్రీచెంగాళమ్మ భక్తులు వేచిచూడాల్సిన అవసరం ఉంది.

శ్రీకాళహస్తి ఇఓగా
టి.బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన ఇఓ, సత్కరిస్తున్న కీలక సిబ్బంది

శ్రీకాళహస్తి నవంబర్ 3 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి కార్యనిర్వహణాధికారిగా టి.బాపిరెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరుజిల్లాలో దీర్ఘకాలం పనిచేసిన బాపిరెడ్డికి స్థానిక వాతావరణం,ఆలయానికి సంబంధించి ఆవగాహన ఉంది. సుమారు రెండు నెలలుగా ప్రభుత్వం వద్ద నానిన సమస్య చివరకు బాపిరెడ్డి నియామకంతో ముగిసింది. గూడూరు ఆర్‌డిఓగా, మాజీ మంత్రి వద్ద ఓయస్‌డిగా, తెలుగుగంగలో పని చేసిన బాపిరెడ్డి, నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసారు. శివయ్య సేవకు ఆయనకు అవకాశం లభించింది.అరుదుగా లభించే ఈ అవకాశం కోసం ఆయన సుమారు రెండునెలలు నిరీక్షించారు. ఆదివారం ఆయన కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తికి వచ్చారు. మొదట జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. తమ విధి నిర్వహణలో మంచిపేరు అందించాలని మొక్కుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులు ఆశీర్వదించారు.తీర్థ ప్రసాదాలు అందించారు. తరువాత తన కార్యాలయంలో స్వామి అమ్మవార్లకు వేదపండితులచే పూజలు జరిపారు.ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి చే ఇఓగా ఫైల్‌పై సంతకం చేయించారు.ఈ కార్యక్రమంలో ఇఇ మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త ఇఓకు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మురళీధర్‌రెడ్డి పుష్పగుచ్చం పచ్చని చెట్టును అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా కీలకమైన బాధ్యతలు నిర్వహించు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి,సతీష్‌మాలిక్, రవి, లక్ష్మయ్య, లోకేష్‌రెడ్డి వారి సహచరులు సత్కరించారు. ఆదివారం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన కొత్త ఇఓ పరిపాలనలో ప్రారంభం అయ్యింది.

దుస్థితిలో చెరువుల సప్లై ఛానల్‌లు ఆందోళనలో అన్నదాతలు

పుడమికి తూట్లు.. అక్రమార్కులకు కోట్లు..

గంగమ్మ ఆలయంలో కార్తీకం పూజలు

4 లో

టెంపో ఢీకొని యువకుడు దుర్మరణం

శాంతిపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలో మండలంలోని మోడల్ స్కూల్ వద్ద ఆదివారం రాత్రి ఓ టెంపో వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం చెందాడు. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. రామకుప్పం మండలం యానాది కాలనీ ప్రాంతానికి చెందిన షణ్ముగం(20)గా భావిస్తున్న యువకుడు కొత్త టువీలర్ వాహనంలో వస్తుండగా ఓ టెంపో వాహనం వేగంగా వచ్చి అతన్ని ఢీకొందని స్థానికులు తెలిపారు. దీంతో తీవ్రగాయాలపాలైన యువకుడు అక్కడే మృతి చెందాడు. టెంపో వాహనం యువకుడ్ని ఢీకొని వేగంగా వెళ్లగా స్థానికు లు కొంతమంది టువీర్లలో ఆ వాహనాన్ని వెంబడించి డిగ్రీ కాలేజ్ వద్ద ఆపు చేయించారు. సంఘటనా స్థలాన్ని రాళ్లబూదుగూరు పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వీధి కుక్కల వీరంగం - అవస్థల్లో ప్రజానీకం

సోమల, నవంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రమైన సోమలలో వీధి కుక్కల దెబ్బకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వందల సంఖ్యలో కుక్కలు అభివృద్ధి చెందడంతో రాత్రి పూట ప్రజలు బయట వీధుల్లో సంచరించాలంటే భయపడుతున్నారు. బయట గ్రామాల నుంచి వచ్చిన ప్రజలైతే కుక్కల భారినపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండలంలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రతి రోజు కుక్కకాటుకు గురైన రోగులు వస్తూనే ఉన్నారు. గొర్రెలు, మేకలు, పశువులు వాటి బారినపడి మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు, 10 సంవత్సరాల క్రితం ఏ పల్లెలో చూసిన నాటు కోళ్లు విరివిగా వీధుల్లో సంచరిస్తుండేవి. చిన్న సన్నకారు రైతులు నాటు కోళ్ల పెంపకంతో అంతో ఎంతో సంపాదించేవారు. వీధి కుక్కల పుణ్యమా అని పల్లెల్లో కూడా నాటు కోళ్ల పెంపకం పూర్తిగా అంతరించిపోయింది. గుంపులుగా వచ్చిన కుక్కలు బైకులు పై వెళ్తున్న వారికి అడ్డంగా రావడం వారు తీవ్రంగా గాయపడడం తరచూ జరుగుతోంది. జంతు హింస చేయరాదని చట్టం ఉండడంతో వీధి కుక్కలు గురించి పంచాయితీ అధికారులు పట్టించుకోవడం మానేశారు. గుంతల తేలిన రోడ్లలో వీధి కుక్కలు అడ్డుపడడంతో వాహనదారుల అవస్థలు చెప్పలేనివి. పంచాయితీ అధికారులు స్పందించి వీధి కుక్కల భారి నుండి ప్రజలను కాపాడాల్సి ఉంది.

వి.కోట ఆర్టీసీ బస్టాండా.. అమ్మ బాబోయ్ !!

వి.కోట, నవంబర్ 3 ప్రభాతవార్త

వాణిజ్య కేంద్రమైన వి.కోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాలు దుర్గంధానికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. దీంతో నిత్యం ప్రయాణించే వేలాది మంది ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్‌కు సమీపంలోనే హోటళ్ల నుంచి తెచ్చి వ్యర్థాలను పడేస్తుంటారు. దీనికితోడు దోమలు ఉక్కిరిబిక్కిరిచేస్తుంటాయి. మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇక్కడ సరైన శుభ్రత పాటించడం లేదని మరుగుదొడ్లకు పది రూపాయలు వసూలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. మరో పక్క ప్రయాణీకులకు సరిపడా కుర్చీలు సైతం బస్టాండులో లేవు. బస్టాండు ప్రాంగణం అంతా గుంతలతో నిండిపోయింది. అధికారులు స్పందించి వి.కోట ఆర్టీసీ బస్టాండులో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కుప్పంలో కార్మికుల సౌకర్యార్థం

ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు

– ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, నవంబర్ 3 ప్రభాతవార్త

కుప్పం ప్రాంత కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చంద్రన్న భవన్‌లో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్,ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం హాజరయ్యారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుప్పంలో ఆటోనగర్ ఏర్పాటుకు ఇదివరకే స్థల పరిశీలన సైతం జరిగిందన్నారు. డికెపల్లి వద్ద సుమారు 11 ఎకరాలు, తంబిగానిపల్లి వద్ద కూడా పదెకరాల్లో స్థల పరిశీలన చేయించామన్నారు. వీటిలో ఏదో ఓ చోట స్థలాన్ని ఖరారు చేస్తామన్నారు. మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల సౌకర్యార్థం కుప్పంలో ఉన్న చంద్రన్న భవన్‌ను మరింత విస్తరించాలని ఎమ్మెల్సీని కోరారు. వివిధ వర్గాల కార్మికుల సభలు, సమావేశాలకు ప్రస్తుతం ఉన్న భవనం చాలడం లేదని అదనపు భవనం నిర్మిస్తే బాగుంటుందని పేర్కొన్నారు. కార్మికులు చంద్రన్న భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, సంఘ అధ్యక్షుడు శివకుమార్, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్, సురేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి శివ, నేతలు మంజునాథ్, సంతోష్, హరి, మునాఫ్, ఇస్మాయిల్, కార్మికులు పాల్గొన్నారు.

1.23లక్షల కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

శాంతిపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

కర్ణాటకనుంచి అక్రమంగా తరలిస్తున్న 1.23లక్షల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేష్ పేర్కొన్నారు. మండలంలోని గెసికపల్లి వద్ద వాహనాలు చేస్తుండగా గుడుపల్లె మండలం కనమ నపల్లి గ్రామానికి చెందిన సత్యవేలు (27), గిరీష్ (33)లు టు వీలర్లలో 285 లీటర్ల కర్ణాటక మద్యంను తరలిస్తూ పట్టుబడ్డాడన్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ 1.23లక్షల విలువ ఉంటుందన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

–120 మందికి ఉచిత వైద్య పరీక్షలు

పెద్దపంజాణి,నవంబర్ 3,ప్రభాతవార్త:

మండలంలోని రాజుపల్లెలో తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటి ఆసు పత్రి వారిచే మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 120 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 20 మందికి శస్త్ర చికిత్సలు అవసరం ఉండడంతో వారిని తిరుపతికి తరలించారు.ఈ కార్యక్రమంలో డా.వెంకటరమణారెడ్డి, ఆసుపత్రి మేనేజర్ పురంధర్ రెడ్డి,టిడిపి నాయకులు బాలకృష్ణరెడ్డి, మంజునాథరెడ్డి,నారాయణ రెడ్డి,నాగరాజు యాదవ్,ప్రవీణ్,గణేష్ పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

–పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

ఐరాల, నవంబర్ 3 ప్రభాతవార్త:

పూతలపట్టు నియోజవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. ఆదివారం మండలంలోని మల్లారపల్లెలో మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు స్వగృహంలో టీడీపీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంకు పూతలపట్టు, చిత్తూరు, చంద్రగిరి ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్మోహన్, పులివర్తి నాని, జిల్లా టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్‌లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈసందర్భంగా 130 రోజుల కూటమి ప్రభుత్వం పాలనపై ఆత్మీయ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈసందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో అందుతోందని తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గంలో ఎక్కడైన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అలాగే పలు సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో మండల జడ్పీటీసీ సుచిత్ర, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు హరిబాబునాయుడు, టీడీపీ నాయకులు కొల్లా రమేష్, గోపీలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించండి

బంగారుపాళ్యం, నవంబర్ 3 ప్రభాతవార్త:

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ సూచించారు. ఆదివారం చెన్నై–బెంగుళూరు జాతీయరహదారి మొగిలి ఘాట్ వద్ద తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మొగిలి ఘాట్‌లో ఆరు కిలోమీటర్లు మేర తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని డీఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలకు చెందిన అధికారులు తగు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే రహదారిపై డివైడర్లు, బారికేడ్లు, సిగ్నల్ లైట్లుతో పాటు ప్రత్యేకంగా చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలపై లౌడ్ స్పీకర్‌లో వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగిన ఓ వాహనాన్ని రహదారి పక్కన ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రమాదాలపై తెలియజేస్తున్నట్లు డీఎస్పీప్రభాకర్ తెలిపారు. బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

నేరాల నియంత్రణకే కార్డెన్‌సెర్చ్

– మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

– డిఎస్పీ చెంచుబాబు

నాయుడుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త

నేరాలను నియంత్రించేందుకే పోలీ సు కార్డెన్ సెర్చ్ చేస్తున్నామని నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు తెలిపారు. ఆదివారం నాయు డుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో డిఎస్పీ చెంచుబాబు, అర్బన్ సిఐ బాబి ఆధ్వర్యంలో పోలీసు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. సెజ్‌లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల యువకులతో మాట్లాడారు. డిఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, యువత మద్యం, గంజాయి, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. మేనకూరు సెజ్‌లోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కర్ణాటక, బీహార్, బెంగాల్ తదితర ప్రాంతాల వారి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలియజేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేస్తే న్యాయం జరుగుతుందని డిఎస్పీ తెలియజేశారు. ఈ ప్రాంత విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపడంతో పాటు వాహనాలు నడిపేటప్పుడు అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అనుమానితులపై గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు పోలీసులకు సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాల కార్మికులు ఈ ప్రాంతంలో 500 మంది వరకు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే వీరు నివాస ప్రాంతాల్లో మత్తుపదార్థాలు ఉన్నాయా, నంబర్లు లేని వాహనాలు ఏమయినా తిరుగుతున్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. వీరితో పాటు పరిశ్రమల్లో లేబర్ కాంట్రాక్టర్లు, కంపెనీ ప్రతినిధులతో సమావేశమై ఇతర ప్రాంతాల వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. కార్డెన్ సెర్చ్‌లో నాలుగు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా

దొరవారిసత్రం, నవంబర్ 3, ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలో విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళ పెద్ద పెద్ద హిటాచ్చిలు, జేసిబిలతో గుంటలు త్రవ్వి పదుల సంఖ్యలో లారీలతో అక్రమ గ్రావెల్ మాఫియా సాగిస్తున్నారని సమాచారం. గత కొద్ది రోజులుగా విచ్చలవిడిగా గ్రావెల్ మాఫియా జరుగుతుండడంతో గ్రామాలకు వెళ్లే రోడ్లు సైతం గుంటలుగా తయారౌతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ఏమీ తెలియననట్లు ఉండడం గమనార్హం.

మతిస్థిమితం లేని వ్యక్తి దాడి

ముగ్గురికి తీవ్ర గాయాలు

బాలాయపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని జయంపు గ్రామానికి చెందిన శివారెడ్డి జనార్ధన్ రెడ్డి ఇంటిపై ఇదే గ్రామానికి చెందిన చింతల లక్ష్మయ్య దాడి చేసి కుటుంబ సభ్యులను గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మయ్య దాడిలో జనార్ధన్ రెడ్డి, లలితమ్మ, కళ్యాణ్ రెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. లక్ష్మయ్యకు మానసిక పరిస్థితి బాగా లేక దాడి చేశారని గ్రామస్తులు భావిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చెన్నై ఆసుపత్రికి బంధువులు తరలించారు. గాయపడిన జనార్ధన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. దాడి చేసిన లక్ష్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందెం కేసులో ముగ్గురు అరెస్టు

వాకాడు, నవంబర్ 3, ప్రభాతవార్త

కోడిపందాలు పందెందారులు ఆడుతుండగా సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు బృందంతో వెళ్లి ముగ్గురిని అరెస్టు చేశారు. ఆదివారం వాకాడు మండలం కొండాపురం గ్రామంలో మారుమూల ప్రాంతంలో కోడి పందెం దారులు కోడిపందాలు ఆడుతుండగా పక్కా సమాచారంతో వాకాడు ఎస్ఐ నాగబాబు బృందంతో కోడి పందెం చోటకి వెళ్లి ఆడుతున్న పందెందారులు పరుగులు తీయగా, మిగిలిన ముగ్గురిని పట్టుకోవడం జరిగింది. వారి వద్ద 1350 రూపాయిలు దొరికాయి. పట్టుకున్న ముగ్గురు మీద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

కొత్తపట్నంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

కోట, నవంబర్ 3 ప్రభాతవార్త

కోట మండలం కొత్తపట్నం గ్రామంలో ఆదివారం బూత్ కన్వీనర్ దక్షాది బాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిల్లకూరు దశరథరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి వాటంబేటి చెంగల్‌రావు, తిరుమూరు మురళి, విన్నమాల అనోక్, గ్రామ కాపులు మస్తానయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, బిసి నాయకులు చల్లా సురేష్, కుమారి వెంకయ్య, అక్కయ్యగారి శ్రీనివాసులు, 164 బూత్ కన్వీనర్ నెల్లిపూడి వెంకటకృష్ణ, జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు కావలి అనోక్, ఇంగిలాల శివ, ఇంగిలాల వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాటంబేటి చెంగల్‌రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవడం వల్ల పార్టీ కార్యకర్తలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఏదయినా ప్రమాదాలు జరిగినప్పుడు రూ.10 లక్షల వరకు బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా కొత్తపట్నం పంచాయతీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, దశరథరామిరెడ్డి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

కరుణాకర్ రెడ్డికి అభినందనలు తెలిపిన రాంకుమార్ రెడ్డి



వెంకటగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త

వైసిపి నూతన జిల్లా అధ్యక్షు లుగా బాధ్యతలు చేపట్టిన భూమన కరు ణాకర్ రెడ్డిని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి అభినందించారు. కరుణాకర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. రాంకుమార్ రెడ్డి ఎన్నికల ముందు వరకు తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వ్యవహరించారు. పలువురు నియోజకవర్గ నాయకులు కరుణాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

సోమిరెడ్డిని విమర్శించే స్థాయి కాకానికి లేదు

టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి రెడ్డి

వెంకటగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి వైసిపి నేత కాకాని గోవర్ధన్ రెడ్డికి లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి తెలిపారు. కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎలాంటి అభివృద్ధి పనులు చయలేదని విమర్శించారు. సోమిరెడ్డి పై కాకాని చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదం అన్నారు. చంద్రమోహన్ రెడ్డి మంత్రిగా, ఎమ్మెల్యేగా సర్వేపల్లిని ఎంతగానో అభివృద్ధి చేశారని తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు కాకాని అడ్డుపడుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి సోమిరెడ్డి నీతి నిజాయితీకి మారుపేరని చెప్పారు. ప్రజా సేవకే ఆయన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. కాకానిని ప్రజలు ఓడించిన మార్పు రాలేదని విమర్శించారు. కాకానికి ప్రజలే తగిన పాఠం చెప్తారని చెప్పారు.

అడవి కాలనీలో కార్డెన్ సర్చ్

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

గూడూరు రెండవ పట్టణ పరిధిలో అడవి కాలనీ ప్రాంతంలో ఆదివారం కోడూరు డిఎస్పి రమణ కుమార్ ఆదేశాల మేరకు చిల్లకూరు, గూడూరు, గూడూరు రూరల్, పోలీస్ సిబ్బందితో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడ కూడా రౌడీయిజం చేస్తే సహించేది లేదన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలై పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు పైనే ఆధారపడి ఉంటుందని వారు తెలిపారు. అదే విధంగా పలు గృహాల్లో తనిఖి నిర్వహించగా ఎలాంటి పత్రాలు లేకుండా నడుపుతున్న ఏడు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదే విధంగా రూపం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్లు నమోదై ఉన్న వారిని స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు టూ టౌన్, వన్ టౌన్ సిఐలు శేఖర్ బాబు, శ్రీనివాస్, రూరల్ కిషోర్ బాబు, ఎస్ఐలు మనోజ్ కుమార్, సుబ్రమణ్యం రాజు, ఏఎస్సీలు మరికొంత సిబ్బంది పాల్గొన్నారు.

నెల్ క్యాస్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సిఐటియు డిమాండ్

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

గూడూరు శివారు ప్రాంతంలో ఉన్న నెల్ క్యాస్ట్ పరిశ్రమలో కోర్ సెక్షన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గోపికృష్ణ (35) పనిచేస్తూ డ్యూటీలోనే ప్రమాదానికి గురై శనివారం మరణించాడు. ఈ విషయమై గూడూరు సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నెల్ క్యాస్ట్ పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదానికి గురై మరణించిన గోపికృష్ణ(35) కుటుంబానికి 50 లక్షల రూపాయిలు ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలని, అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ సహకారాలను వెంటనే బాధిత కుటుంబానికి అందించాలని వారు డిమాండ్ చేశారు. నెల్ క్యాస్ట్ పరిశ్రమలో దీర్ఘకాలికంగా ఉన్న మిషనరీ తుప్పు పట్టిపోవడం వాటి స్థానంలో కొత్త మిషనరీ బిగించకపోవడం కార్మికుల మృతికి ప్రధాన కారణం అని వారు తెలిపారు. పరిశ్రమలలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన లోపం. గతంలో కూడా నెల్ క్యాస్ట్ పరిశ్రమ నందు పనిచేస్తున్న అనేక మంది కార్మికులకు చేతులు, కాళ్లు, ప్రమాదవశాత్తు పోగొట్టుకోవడం అంగవైకల్యాలతో వీధినపడిన కుటుంబాలు అనేకం ఉన్నాయని వారందరి పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి పరిశ్రమలపై సంబంధిత అధికారులు, లేబర్ అధికారులు గాని, నాయకులు గాని పట్టించుకొని బాధ్యత కుటుంబాలకు న్యాయం చేసిన దాఖలాలు ఇప్పటి వరకు లేవని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి జరుగుతున్న ప్రమాదాలపై ఉన్నత స్థాయి అధికారులచేత విచారణ చేసి యాజమాన్యంపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణయ్య, ఎస్. సురేష్, జిల్లా కమిటీ సభ్యులు పి. శ్రీనివాసులు, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన తయారి పోటు పరిశీలన

-నిత్యాన్నదానలో భోజనం చేసిన ఇఓ

శ్రీకాళహస్తి నవంబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన టి.బాపిరెడ్డి ఆదివారం మధ్యాహ్నం భక్తులతో కలసి భోజనం చేసారు. తరువాత ఇక్కడ భక్తులకు అందిస్తున్న భోజనం తయారి పోటును పరిశీలించారు. భోజనం తయారికి అందిస్తున్న సరకులు, దిట్టం, అలాగే పరిసరాల పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. ఇక్కడ పర్యవేక్షకులు నాగభూషణం నాయక్ ఇఓ కు వివరించారు. అంతేకాక భక్తులకు అందిస్తున్న నిత్యాన్న ప్రసాదంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇఓ సూచించారు. అలాగే వచ్చిన భక్తులను భగవత్ స్వరూపులుగా భావించి సేవలందించాలన్నారు. మధ్యాహ్నం రాత్రి భక్తులకు చాలినంత అన్న ప్రసాదాలను అందించాలని సూచించారు. ఈ పథకంకు మంచిపేరు ఉందని దానిని ఇంకా మెరుగు పరచాలని ఇఓ పర్యవేక్షకులకు సూచించారు. కాగా లడ్డు విక్రయ కౌంటర్లలో పరిస్థితి పరిశీలించారు. అనంతరం నిత్యాన్నదానంలో భక్తులకు అందించే ప్రసాదాన్ని పరిశీలించి నాణ్యతగా ఉండాలని ఎలాంటి పరిస్థితుల్లోను రాజీపడరాదని, భక్తులకు అందించే అన్నదానంలో రాజీపడేది లేదన్నారు.

5న నాగుల చవితి:

ఆలయానికి అనుబంధంగా నిర్వహించు ఉత్సవాల్లో నాగుల చవితి ఒకటని దీనిని ఈ నెల 5న నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. ఆలయానికి సమీపంలోని మూడవ గోపురం తిరుమంజనం వారి గోపురం వద్ద వెలసిన రుద్రపాదాల వద్ద నాగుల పుట్ట వద్ద నాగుల చవితి కార్యక్రమాలను ఉదయం 6గంటలకు నిర్వహించబడుతుందని ఇఓ తెలిపారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఇక్కడ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

తొట్టంబేడు, నవంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని వైఎస్ఆర్ టిఏశాఖ రాష్ట్రశాఖ పక్షాన అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్‌రెడ్డి, సుధీర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 3వతేదీపైన గడుస్తున్నా పెన్షన్లు అందలేదని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించలేదని ఇంత వరకు ఐఆర్ ప్రకటించలేదని ఉద్యోగులపై కేసు పెడితే కేసు పెట్టిన వారికి ప్రభుత్వం అండగా ఉండి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు ఎపిజిఎల్ఐసి, జిపిఎఫ్, రుణాలు, లీవ్ ఎక్యాష్‌మెంట్ మంజూరు చేయలేదని సిపిఎస్ రద్దుపై వారంలో సమీక్ష చేస్తామని నాలుగు నెలలు గడచిపోయినా ఉద్యోగులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు నాడు-నేడు మార్చి మన బడి-మనభవిష్యత్తు అని ఇంత వరకు నిధులు మంజూరు చేయాలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వాటిని దృష్టిలో ఉంచి సత్వరం పరిష్కరం చూపాలన్నారు.

రేపటి నుంచి ఈటిసిలో శిక్షణ కార్యక్రమం

తొట్టంబేడు, నవంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్(ఆర్‌జిఎస్ఏ) నిధులతో రాష్ట్ర గ్రామీణాభివృద్ధిద మరియు పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ(ఎపిఎస్ఐఆర్‌డి-పిఆర్) ఆధ్వర్యంలో రేపటి నుంచి పూర్వ నాలుగు జిల్లాలకు సంబందించిన ప్రజాప్రణాళిక ప్రచారం 2024-25 ద్వారా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జిపిడిపి/డిపిడిపి/డిపిడిపి 2025-26 తయారీ ప్రక్రియకు సంబందించిన జిల్లా స్థాయి శిక్షణలు పంచాయతీ వనరుల కేంద్రాల్లో సిఈవో జిల్లా పరిషత్, డిపిఆర్‌సి ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్, డిపిఓ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 6వ తేదీ వరకు చిత్తూరు, పలమనేరు, తిరుపతి డివిజన్ పరిధిలోని వారికి మరియు 7 నుంచి 8వ తేదీల్లో మదనపల్లి డివిజన్ పరిధిలో శిక్షణ ఉంటుందనానరు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలకు చెందిన శిక్షణా కేంద్రాల్లో పైచెప్పిన తేదీల్లో టిఓటి శిక్షణలు నిర్వహించుటకు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం జరగబోయే వివిధ బ్యాచుల ద్వారా జిల్లా స్థాయి ప్రజాప్రజాప్రతినిధులు, అధికారులు మరియు టిఓటిలు ఎంపిడిఓలు అందరు ఈఓపిఆర్‌డిలు మరియు ప్రతి మండలం నుంచి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌మరియు లైన్ డిపార్మ్‌మెంట్ అధికారులు హాజరయి ఈశిక్షణ పొంది తదుపరి మండలంలో ప్రజాప్రతినిధులుకు అధికారులకు లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఉద్యోగుల శిక్షణ ఇస్తారు. ఈశిక్షణలు ద్వారా క్షేత్రస్థాయి వరకు సరైన అవగాహన అభిస్తేనే రాబోయే సంవత్సరపు ప్రణాళిక సక్రమంగా తయారు చేయడం మరియు అమలు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధుల విషయంలో మనం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం ఈశిక్షణ కార్యక్రమాన్ని ప్లాన్ తయారీ అమలు మరియు ఆడిట్‌ల ప్రాధాన్యత పరంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని పూర్తి స్థాయిలో పర్యవేక్షించేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ(ఎపిఎస్ఐఆర్‌డి పిఆర్)కు చెందిన అధికారులు పరిశీలకులుగా పర్యవేక్షిస్తారన్నారు. ఈ అంశాలనీ తెలియజేస్తూ ఈ శిక్షణలు ముఖ్యంగా గ్రామ, మండల, జిల్లా పరిషత్ స్థాయిలోని పంచాయితీలు 2025-26 సంవత్సరానికి తయారు చేయాల్సిన ప్రణాళికలను సమర్ధవంతంగా తయారు చేసి తద్వారా పంచాయతీ అభివృద్ధికి కావాల్సిన నిధులు విడుదల్లో సమస్యలు రాకుండా చూసుకునే విధంగా అవగాహన సాధించేందేందుకు తోడ్పడే విధంగా నిర్వహించబడుతానని ప్రిన్సిపల్ నాగపద్మజ తెలిపారు.

అంజిమేడు ముస్లింలకు శ్మశాన స్థలం

మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా : ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి నవంబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మైనారిటి ముస్లిం అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తానని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పేడు మండలంలోని అంజిమేడు పంచాయతీలోని పోతుమానుగుంట యానాది సెంటర్‌లో నివాసముంటున్న ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు శ్మశానానికి స్థలాన్ని కేటాయిస్తూ అధికారికంగా రికార్డులను ఎంఎల్ఏ రాజాభాయి, మహాబూబ్‌బాషాలకు అందజేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మైనారిటీల సంక్షేమానికి అభివృద్ధికి వెనుకాడనన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని మైనారిటి ముస్లింల ఈదాగాహ్‌ల అభివృద్ధికి తాను భరోసా ఇచ్చానని త్వరలోనే దానిని కడూడా నెరవేరుస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. నిరుపేద మైనారిటి ముస్లిం సంక్షేమానికి సంబంధించిన పథకాలను అమలు చేయటంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హజ్ యాత్రకు ప్రభుత్వం సబ్సీడీ ఇచ్చేదని దానిని చంద్రబాబునాయుడు పునరుద్ధరించారన్నారు. ఇక మసీదుల్లో మౌజన్‌లు, ఇమాంలకు గౌరవ వేతనం అందించే సంప్రదాయాన్ని పునరుద్ధరించారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని షాదీమహల్స్, ఈదాగాహ్‌ల అభివృద్ధికి తాను ప్రత్యేక నిధులు సాధిస్తామని భరోసా ఇచ్చారు.

తెలంగాణా సిఎంతో సుధీర్‌రెడ్డి బేటీ

శ్రీకాళహస్తి, నవంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలంగాణా భవన్‌లో బేటీ అయ్యారు. శ్రీకాళహస్తిలో తెలంగాణా భవన్ ఏర్పాటు చేయాలని చర్చించారు. ఇటీవల ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తిలో తెలంగాణా భవన్ ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోవాలని సుధీర్‌రెడ్డి కోరారు. రెండు రోజుల క్రితం రేవంత్‌రెడ్డి సతీమణి ఆలయంలో రాహుకేతు పూజలు నిర్వహించకున్న విషయం విదితమే.

కరెంటు సమస్యలను పరిష్కరిస్తా : ఏడీ వెంకటముని

విజయపురం, నవంబరు 3 ప్రభాతవార్త:

కరెంటు సమస్యలను పరిష్కరిస్తానని ట్రాన్స్‌కో ఏడీ వెంకటముని పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాథపురంలో సబ్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు లో ఓల్టేజీ సమస్యలు లేకుండా అందరికీ నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. కార్యక్రమంలోలైన్ ఇన్‌స్పెక్టర్ సల్వానందం, లైన్ మేన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరుపతి విద్య, నవంబర్ 3 ప్రభాతవార్త:

తిరుపతి లోని టీపీపీఎం హైస్కూల్లో 1995-96 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా 28 సంవత్సరాల తర్వాత తాము చదివిన స్కూల్ వద్దకు చేరుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆ లింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన మునిరామయ్య(మ్యాథ్స్), వెంకటేశ్వర్లు(ఇంగ్లీష్), పర్వత రెడ్డి(సోషియల్), ఉపాధ్యాయుని శ్రీ దేవి ప్రస్తుత టి పిపి ఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనందలను శాలువాలు కప్పి సన్మానించి తమ ఆత్మీయ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అందరూ కలిసి భోజనం చేసిన తర్వాత వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమతో పాటు పదవ తరగతి చదివి ఆకస్మికంగా తుది శ్వాస విడిచిన మిత్రులను తలుచుకొని ఆవేదన చెందారు. వారి ఆత్మకు శాంతి కలగాలంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. తాము విద్యా బుదుద్లఉ నేర్పిన ఆనాటి పిల్లలు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థానాల్లో ఉండటం చూసి ఉపాధ్యాయులు ఆనందించారు.

బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్

తిరుపతి విద్య, నవంబర్ 3,ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దకాపు లేఔట్ లో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ లు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ మేరకు బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇటీవల విజయవాడ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశామని చెప్పారు. హామీలు నెరవేర్చడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా చేయాలన్నారు. అలాగే బీసీల పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు వసంత్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో డి. అభినాద్ ప్రతిభ

తిరుపతి క్రీడ, నవంబర్ 3, ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన జూజిస్తూ ఏపి స్టేట్ ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో 12 సంవత్సరాల లోపు విద్యార్థుల పోటీలలో డి. అభినాద్ తన ప్రతిభను చాటాడు. సరస్వతి, ప్రతాప్‌ల కుమారుడైన డి. అభినాద్ శ్రీ కోదండరామస్వామి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. అదే స్కూలులోని కరాటే మాస్టర్ డా. డి. చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో దాదాపుగా ఐదు సంవత్సరాల శిక్షణ పొందుతున్నాడు. అతని నైపుణ్యాలను గుర్తించిన కోచ్ అతనిని రాష్ట్ర స్థాయి పోటీలకు సన్నద్ధం చేసి ఉన్నతంగా రాణించే విధంగా తర్ఫీదులు ఇచ్చాడని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినాధ్‌కు అభినందనలు తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, నవంబర్ 3 ప్రభాతవార్త:

1కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు నగరికి చెందిన గోపీ అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ విరాళ మొత్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విఘ్నేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్



వార్తకు స్పందన

పాకాల, నవంబర్ 3, ప్రభాతవార్త

పాకాల మండలం దామలచెరువు టౌన్ నందు పగలంతా వీధి దీపాలు వెలుగుతూ ఉన్నాయి అన్న వార్త కథనానికి స్పందించిన స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది ఆదివారం మరమ్మతులు పూర్తి చేసారు. సత్వరం అధికారులు సమస్యపై స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 3, ప్రభాతవార్త

తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 4వ తేది సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

కిరాతకుడిని కఠినంగా శిక్షించాలి - సీపీఎం

కేవీబీ పురం, నవంబరు 3 ప్రభాతవార్త:

అభం, శుభం తెలియని చిన్నారిని అత్యాచారం చేసి హత్య చేసిన కిరాతకుడు సుశాంత్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని సీపీఎం నాయకులు కోరారు. ఈ సందర్భంగా సీపీఎం తిరుపతి జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఈ సమాజం ఎటుపోతుందని గగుర్పాటు కలుగుతుందన్నారు. 22 సంవత్సరాల సుశాంత్ అనే యువకుడు ఇటువంటి కిరాతకానికి పాల్పడుతున్నారంటే ఈ సమాజం అతనికి ఏమి నేర్పిస్తుందో మనం ఆలోచించాలని దాసరి జనార్ధన్ తెలిపారు. నేడు సమాజంలో యువత పక్కదారి పట్టడానికి మత్తు పదార్థాలైన గంజాయి, సారాయి కారణం అవుతున్నాయన్నారు. ఇటువంటి వాటిని అరికట్టడంతో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయి. బాధిత కుటుంబానికి 10 లక్షల పరిహారం కాక ఐదు ఎకరాలు భూమి, ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం అదనంగా మరో 15 లక్షలు కేటాయించి ఆదుకోవాలని సీపీఎం డిమాండ్ చేశారు. దోషిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిని చిదిమేసిన కిరాతకునికి కఠిన శిక్ష తప్పదు - ఎమ్మెల్యే

కేవీబీ పురం, నవంబరు 3 ప్రభాతవార్త:

చిన్నారిని అతి కిరాతకంగా అత్యాచారంచేసి హత్య చేసిన కిరాతకుడు నాగరాజుకు కఠిన శిక్ష పడేలా పోలీసు కేసు నమోదు చేస్తామని, జీవితాంతం జైల్లోనే ఉండేలా చర్యలు చేపడతామని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. బాధిత కుటుంబానికి తన సొంత డబ్బు పదివేలు ఆర్థిక సాయం అందించారు. కేవీబీ పురం మండలంలో చనిపోయిన చిన్నారి స్వగ్రామమైన ఓల్లూరు ఎస్టీ కాలనీలో పర్యటించి చిన్నారి తల్లిదండ్రులు మధు, మమతలను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, పాలగిరి మల్లికార్జున్‌రెడ్డి, టీఎన్‌టీయూ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జయరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీనివాసులునాయుడు మృతికి పలువురు నివాళి

కేవీబీ పురం, నవంబరు 3 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజుల నాయుడు అన్న శ్రీనివాసులు నాయుడు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భౌతికాయానికి తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమలైరెడ్డి, దశ్యంత్‌రాజు, తదితరులు నివాళులర్పించారు.

రేణిగుంట పంచాయతీ పాలనా వ్యవస్థ గాడి తప్పిందా..?

రేణిగుంట, నవంబరు 3 ప్రభాతవార్త:

రేణిగుంట పంచాయతీ పరిపాలన వ్యవస్థ గాడి తప్పిందని అనేక విమర్శలు వస్తున్నాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంకట సుధీర్ రేణిగుంట పంచాయతీపై శ్రద్ధ చూపి పంచాయతీకి నూతన కార్యదర్శి శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పోస్టులను భర్తీ చేయించారు. అయితే కొంత మంది పంచాయతీకి సంబంధం లేని తెలుగుదేశం పార్టీ నాయకుల వల్ల పంచాయతీ పాలన గాడి తప్పిందని అంటున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల జరిగిన సర్వసాధారణ సమావేశం, సర్పంచ్, కార్యదర్శితో కొంత మంది వార్డు మెంబర్లకు వాగ్వాదం జరిగిందన్న విషయం పంచాయతీలోని ప్రజలందరికి తెలుసు. పంచాయతీ ఏజెండాతో సంబంధం లేకుండా 9 పనులను మినిట్స్ బుక్‌లో పొందుపరచడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. పంచాయతీ పాలకవర్గంతోసంబంధం లేని ఓ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పంచాయతీ పాలక వ్యవహారంలో జోక్యం చేసుకోవడం పంచాయతీలో చర్చనీయాంశం అయింది. ఈ క్రమంలో ఓ వార్డు మెంబరు తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎప్పుడో జరగాల్సిన వేలం పాటల ప్రక్రియ ఈ గందరగోళాల మధ్య జరగడం లేదన్న విమ ర్శలు పంచాయతీ ఎదుర్కొంటుంది. పంచాయతీ ఆదాయానికి గురిపడే ప్రక్రియకు ఎందుకు అధికారులు ఎందుకు మద్దతు ఇస్తున్నారో లోగుట్టు పెరుమాళ్ళ కెరుక. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి జోక్యం చేసుకుని పంచాయతీ పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

శివ ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్టకు విరాళాలు సేకరణ

సత్యవేడు, నవంబరు 3 ప్రభాతవార్త:

సత్యవేడు మండలం మదనంబేడులో ప్రసిద్ధిగాంచిన మరగదాంబికా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం స్థానిక శివ భక్తులు నడుంబిగించారు. ఇందులో భాగంగా నవంబరు 21న ఆలయంలో నిర్వహించనున్న ధ్వజస్తంభం ప్రతిష్ట చేయడం కోసం అవసరమైన నిధులను సమీకరించడంలో భాగంగా ఆదివారం మదనంబేడు గ్రామంలోని శివ భక్తులు విరాళాల సేకరణకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 75 మంది శివ భక్తులు శివ దుస్తులు ధరించి డమరుకం మారుమోగుతుండగా నిష్టతో గ్రామస్తుల నుంచి విరాళాలను సేకరిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి విరాళాలను సేకరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇంటింటికి వెళ్లిన శివ భక్తుల బృందానికి మహిళలు పెద్ద ఎత్తున హారతులతో స్వాగతం పలకడంతో పాటు తమకు తోచిన సాయాన్ని విరాళాల రూపంలో అందిస్తున్నారు. ఈ క్రమంలోనే పేరడం, ఆంబాకం, సీతారాంపేట తదితర అన్ని గ్రామాల్లోను పర్యటించి విరాళాలను సేకరించనున్నారు. నవంబరు 21న ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కోరుతున్నారు. ఇదే గాక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం తమకు తోచిన సహాయాన్ని అందించి స్వామివారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు. విరాళాలు అందించే దాతలు 9949195122, 9491167237 నంబర్లను సంప్రదించాలన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి టిడిపి పెద్దపీట : గంజి

పుత్తూరు, నవంబరు 3 ప్రభాతవార్త : కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య అన్నారు. రూరల్ మండలం పరమేశ్వరమంగళం పంచాయతీ కైలాసపురంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రూపాయలతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు వైద్య, విద్య, ఉపాధి సహాయం పార్టీ అందిస్తుందని తెలిపారు. వాట్సప్, టెలిగ్రామ్, టిడిపి వెబ్‌సైట్ ద్వారా పార్టీ సభ్యత్వం తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ ప్రధాన కార్యదర్శి ఎ.బాలాజీ, తడుకు సర్పంచ్ పి.వెంకటేష్, మాజీ సర్పంచ్ ఎం.జయశేఖర్, నాయకులు శ్రీకాంత్, కృష్ణకుమార్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రిని కలసిన చెంగారెడ్డి

వడమాలపేట, నవంబరు 3 ప్రభాతవార్త: చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి హోంమంత్రి అనితను కోరారు. ఆదివారం ఏఎం పురం ఎస్టీ కాలనీకి వెళ్లి బాధితులను పరామర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. హోంమంత్రి వచ్చే అంత వరకు వేచి ఉండి ఆమెతో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హంతకుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని మంత్రిని కోరారు.

కార్తీక మాసంలో...ఆకాశ దీపం

శ్రీకాళహస్తి నవంబర్ 3 ప్రభాతవార్త : శివయ్య సన్నిధిలో కార్తీక మాసం దీపం వెలిగిస్తే ఎంతో మంచిదనే అభిప్రాయం ఉందని కొత్తగాబాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి అన్నారు. ఆదివారం ఆలయంలోని కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి అన్నారు. ఇక్కడ పని చేయటానికి అవకాశం రావటం తన అదృష్టమన్నారు.ఆదివారం శివయ్య సన్నిధిలో 'ఆకాశ దీపాన్ని'వెలిగించే అవకాశం శివయ్య కల్పించాడన్నారు. నెల రోజుల పాటు ఇక్కడ మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారని దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆకాశదీపాన్ని ఇఓ దంపతులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓతో పాటు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఏఇఓ లోకేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుస్థితిలో చెరువుల సప్లై ఛానల్‌లు... ఆందోళనలో అన్నదాతలు

బాలాయపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : 14 చెరువులకు నీరు అందించే కయ్యూరు చెరువు సప్లై ఛానల్ దుస్థితికి చేరింది. కాలువ కంప చెట్లు పిచ్చి మొక్కలతో పూడిపోయి ఉంది. బాలాయపల్లి, వెంకటగిరి మండలాల్లోని 14 చెరువులకు నీరు వచ్చేందుకు బంగారుపేట కైవల్య నది నుండి ఈ ఛానల్‌ను తొవ్వించారు. బాలాయపల్లి మండలం కయ్యూరు చెరువు గూడూరు డివిజన్‌లో అతి పెద్దది. ఈ చెరువకు నీరు వచ్చేందుకు ఈ కాలంలో రాజుల కాలంలో తవ్వించారు. మండలంలోని నిడిగల్లు, కయ్యూరు, గాజులపల్లి, అరిగేపల్లి, వెంకటగిరి మండలంలోని జంగాలపల్లి బంగారుపేట, అమ్మపాలెం, ఆగ్రహారం, పాపమాంబాపురం, ముద్దంపల్లి గ్రామాల్లోని చెరువులకు నీళ్లు ఇచ్చేందుకు ఈ కాలువను తొవ్వారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ కాలువ పూడిపోయి దుస్థితికి చేరింది. గతంలో రైతులు శ్రమదానంతో ఈ కాలమును తవ్వి బాగు చేసేవారు. కొందరు కాంట్రాక్టర్లు రైతుల శ్రమను బిల్లులు పెట్టుకుని స్వాహా చేస్తున్నారని రైతులు బాగు చేయడం మానేశారు. అయితే నీటి పారుదల శాఖ అధికారులు కాలువ విషయాన్ని పట్టించుకోవడం లేదని రైతులు సప్లై ఛానల్ నిరుపయోగంగా ఉందని రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులైన చర్యలు తీసుకుని సప్లై ఛానల్ బాగు చేయించాలని రైతులకు కోరుతున్నారు.

తూర్పున పలకరించిన ఈశాన్య రుతుపవనాలు

శ్రీకాళహస్తి, నవంబర్ 3 ప్రభాతవార్త : జిల్లాలో ధాన్యాగారాలుగా ప్రఖ్యాతి చెంది తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురవటం ఆనవాయితి. అక్టోబర్ నెలలో అల్ప పీడనంతో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదైంది. నవంబర్ సాధారణ సగటు వర్షపాతం 332 మిమి.లుగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురిసింది.అన్నదాతలు ముందు జాగ్రత్తగా ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో రైతాంగం నార్లు పోసుకొని నాట్లకు సిద్ధమయ్యారు. నెల నుంచి నాట్లు వేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంతాల్లో రైతులకు సరైన చేయూత లేదు. వ్యవసాయశాఖ ఉంటే అంతంత మాత్రంగానే ఉంది. ఇక సీడ్స్ కార్పొరేషన్ ఉంటే రైతులకు సరైన విత్తనాలు అందించటం లేదు. ఇక పెట్టుబడుల మాట దేవుడెరుగు. ఈ ఏడాది ఈశాన్యరుతుపవనాల వల్ల వర్షాలు మొదలవటంతో అన్నదాతలు పులకించి పోతున్నారు. అయితే అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం 229 మి.మిలు కాగా ఈ ఏడాది శ్రీకాళహస్తిలో 305 మి.మీ వర్షపాతం నమోదైంది.

తూర్పున చెరువుల సంఖ్య అత్యధికమే:

జిల్లాలో తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరిలలో అత్యధికంగా పంటలు పండిస్తారు. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌ను పంటలపై ముందు జాగ్రత్తగా రైతులు నార్లు పోసుకొని నాట్లుకు సిద్ధంగా ఉన్నారు. నైరుతి నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. వాతావరణం మారింది. ఇక్కడ అక్టోబర్ నవంబర్, డిసెంబర్ మాసాల్లో వర్షాలు అత్యధికంగా కురుస్తాయి,ఈ ప్రాంతంలో వ్యవసాయం చెరువుల మీద ఆధారపడి సాగేది. ఇటీవల కాలంలో తెలుగుగంగ పథకం వచ్చినా నీటిని చెరువులకు నింపి అక్కడ నుంచి వ్యవసాయం సాగిస్తున్నారు. సాధారణంగ ఈ ప్రాంతాల్లో 32వేల హెక్టార్లలో పంటలు పండిస్తారు. రబీసిజన్‌లోఅత్యధికంగా వరిని పండిస్తారు. కొందరు స్వల్పకాలిక రకాల్ని, మరి కొందరు దీర్ఘకాలిక రకాల్ని పండించటం అనవాయితి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండే పరిస్థితి కనబడుతుంది.

విత్తు, విత్తనం కోసం పరుగులు:

తూర్పు మండలాల్లో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వాణిజ్యపంటలపై దృష్టిసారించిన రైతులు చెరకు సాగుపై పడ్డారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోఏర్పాటు చేసిన ప్రైవేటు ఫ్యాక్టరీని మూసివేశారు.దాంతో రైతులు ఆర్థికంగా కోలుకోలేని స్థితి చోటు చేసుకుంది. దాంతో బ్యాంకర్లు కూడా రుణాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. బ్యాంకులు ప్రభుత్వ పథకాలపై చూపుతున్న శ్రద్ధ రైతాంగంపై చూపటం లేదు. ఇక ఇక్కడ ఖరీఫ్‌లో పండించిన పంటలు నెల్లూరు రకాల వరికి ధరలు పలకలేదు. ఇక సాగుచేయటానికి నాణ్యమైన విత్తనాలు ప్రశ్నార్థకంగా మారింది.ఇక్కడ వాతావరణానికి తగ్గ విత్తనాలు దొరకటం లేదు. ఏ రకాలు పండించాలో తెలియని స్థితి చోటు చేసుకుంది.దాంతో రైతులు మంచి రకం విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు.

ఎరువుల కొరత, కూలీలు లేక:

నేడు వ్యవసాయం ఎత్తుభారం కాదు నిర్వహణే కష్టంగా మారింది. అడుగడుగునా సమస్యలే సమస్యల న్నట్లు మారింది. ఓ వైపు నాణ్యమైన విత్తనాలు దొరకటం లేదు.ఇక కూలీలు దొరకటం ప్రశ్నార్థకంగా మారింది. పని చేసే గంటలు తక్కువ కూలీలు అధికంగా మారింది. యంత్రాలు రావటంతో కూలీలు వలస వెళ్ళారు.దాంతో కూలీల కొరత చోటు చేసుకుంది. ఇక ఎరువుల పరిస్థితి సరే సరి. ప్రస్తుతం నాట్లు వేసే సమయంలో ఎరువులు కావాలి. అంతేకాక కూలీలు అవసరం కానీ దుక్కులు దున్ని వ్యవసాయానికి సిద్ధమైనా కూలీల కొరత తీవ్రంగా ఉంది. పెట్టుబడి కోసం చేసిన అప్పుల్ని పంట చేతికొచ్చిన తరువాత తీర్చుకోలేక పోతున్నారు.

పుడమికి తూట్లు.. అక్రమార్కులకు కోట్లు!

దొరవారిసత్రం, నవంబరు 3 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండలం ఎర్రమట్టి దందాకు కెరాఫ్‌గా మారింది. పూలతోట రెవెన్యూ పరిధిలో ఆనేపూడి, వడ్డి కండ్రిగ, పూలతోట, పల్లూరు మొదలగు గ్రామాల పరిధిలో అక్రమార్కులు ముఠాగా ఏర్పడి ఎర్రమట్టిని అక్రమ రవాణా చేస్తూ కోట్ల రూపాయిలు దండుకుంటున్నారు. కొంత మంది నాయకుల అండదండలతో ఈ ఎర్రమట్టి అక్రమ దండా రాత్రుల్లో దర్జాగా సాగుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మండలంలోని ప్రభుత్వ భూములలో ప్రకృతి వనరులను దోచేస్తున్నారు. అక్రమార్కులు కొంత మంది సిండికేట్‌గా ఏర్పడి ఈ ఎర్రమట్టిని తమిళ నాడుకు, రియలెస్టేట్, ప్లాట్లకు అమ్మి కోట్ల రూపాయిలు దండుకుంటున్నారు. మండలంలోని అనేక ప్రాంతాలలో ఈ ఎర్రమట్టి మాఫియా చాపకింద నీరులా వ్యాపిస్తుంది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దొరవారిసత్రం మండల చుట్టు పక్కల రియల్టెట్ వెన్‌చర్ల కారణంగా ఏర్పడిగా గిరాకీలను క్యాష్ చేసుకునేందుకు ఈ వ్యాపారాన్ని ఎంచుకున్న కొందరు నేతలు మండల పరిధిలోని చెరువులు, వ్యవసాయ భూములను, సిజెఎఫ్ఎస్ భూములను సైతం త్రవ్వేసుకుంటూ కోట్ల రూపాయిలు దండుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే పట్టించుకోకపోతే కొద్ది రోజులకు మండల పరిధిలో ఈ అక్రమార్కులు ప్రకృతి నాశనానికి చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

శ్రీ చెంగాళమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే అఖిలప్రియ

సూళ్లూరుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవిని మాజీమంత్రి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమి అఖిలప్రియ ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన ఆమెకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బివి ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తుందన్నారు. అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం విస్మరించిన పనులను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో కార్తీకం పూజలు

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 3 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం కార్తీకం పూజలను కన్నుల పండుగలా నిర్వహించారు. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురష్కరించుకొని జలాది, నారికేళం, చందన, పుష్పాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణగావించారు. కొండదినం కావడంతో రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ముడుపులు చెల్లించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

హోంమంత్రికి ఘన స్వాగతం

రేణిగుంట, నవంబరు 3 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి అనితకు ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆమెకు విమానాశ్రయంలో చిత్తూరు ఎంపీ ప్రసాద్‌రావు, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ నరసింహయాదవ్, జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి కోట వినుత, జనసేన నాయకులు కోట చంద్రబాబు, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

రైల్వేశాఖ స్టడీ టూర్ పార్లమెంటరీ కమిటీకి ఘన స్వాగతం

రేణిగుంట, నవంబరు 3 ప్రభాతవార్త: రైల్వేశాఖ స్టడీ టూర్ పార్లమెంటరీ కమిటీకి రేణిగుంట రైల్వేస్టేషన్‌లో ఆదివారం ఘన స్వాగతం లభించింది. రైల్వే శాఖపై ఆన్‌ది స్పాట్ స్టడీ టూర్ రెండు రోజుల పర్యటన నిమిత్తం దూరంతో ఎక్స్‌ప్రెస్ రైలులో సీఎం రమేష్ సారథ్యంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు రేణిగుంట చేరుకున్నారు. వీరికి సౌత్ సెంట్రల్ రైల్వేస్ జీఎం అరుణ్‌కుమార్ జైన్, డీఆర్ఎం విజయకుమార్, తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, అభిమానులు, రైల్వే ఉన్నతాధికారులు, రైల్వే ఉద్యోగులు, రైల్వే కార్మికులు స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వీరిని గజమాలలతో ఘనంగా సత్కరించారు. సీఎం రమేష్ విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరు నుంచి రేణిగుంట రైల్వేస్టేషన్‌కు వచ్చామని తిరుపతి జిల్లాలో రైల్వే శాఖ అభివృద్ధి పనులు పరిశీలనతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా రైల్వే అధికారులతో చర్చిస్తామన్నారు. సోమవారం తిరుమల శ్రీవారి దర్శనానంతరం వివిధ రైల్వేస్టేషన్లను సందర్శిస్తామన్నారు. తిరుపతి జిల్లా పర్యటన అనంతరం హైదరాబాద్‌లో రైల్వే ఉన్నతాధికారులతో సమీక్షిస్తామన్నారు. అనంతరం కమిటీ సభ్యులు తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

కార్తీకమాస హోమాలు ఆరంభం

తిరుపతి,నవంబర్ 3 ప్రభాతవార్త: పవిత్రమైన కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వేదోక్తంగా గణపతిహోమం ప్రారంభమైంది. కార్తీకమాసంతో ఆలయంలో నెలరోజులపాటు హోమమహోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యాగశాలలో వినాయకస్వామి ప్రతిమకు విశేష అలంకరణలు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అర్చక బృందం పూజ,జపం, గణపతిహోమం, లఘుపూర్ణాహుతి, నివేదన నిర్వహించారు. 16 నామాలతో గణపతిని స్తుతించారు.

ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగుల భవిత 'ప్రభుత్వం' చేతుల్లో

- అనుమతులు పొందిన పోస్టుల కంటే అధికంగా ఉద్యోగులు .. - కాంగ్రెస్..వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా ఉద్యోగాల కల్పన !!

- ప్రభుత్వానికి నివేదిక అందించనున్న విచారణ కమిటీ .. - ప్రభుత్వం పైనే ఉద్యోగుల ఆశలు!!

కుప్పం, నవంబర్ 3 ప్రభాతవార్త : ద్రవిడ భాషలు, సంస్కృతి పరిరక్షణ కోసం ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్నారు. 27 సంవత్సరాల చరిత్ర గల ద్రవిడ వర్సిటీలో గత కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో చిత్తూరుకు చెందిన గౌసియా ఏజెన్సీ కింద 254మంది పనిచేస్తున్నారు. వీరిలో పలువురు అటెండర్లు, వాచ్‌మెన్లు, గార్డెనర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులుగా ఉన్నారు. ప్రస్తుతం సుమారు 15-16 ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు కూడా ఉన్నారు.2004-14 మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చింది. ఆ పదేళ్ల కాలంలో వర్సిటీలో అప్పటి నేతల పలుకుబడులు ఉపయోగించి అత్యధిక సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ద్రవిడ వర్సిటీలో చేరిపోయారు. ఓదశలో ద్రవిడ వర్సిటీలో విద్యార్థులు తక్కువ, ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారనే చర్చ సైతం జరిగింది. అప్పట్లో ద్రవిడ వర్సిటీకి దూరవిద్యా విధానం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కాసుల పంట కురిపించేది. ఈ నేపథ్యంలో దూర విద్య విభాగంకు వచ్చిన నిధులతోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తూ వచ్చేవారు. ద్రవిడ వర్సిటీ దూరవిద్యా విధానంలో చేపట్టిన పిహెచ్‌డి ప్రవేశాలు, పట్టాల ప్రదానం గతంలో వర్సిటీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా దిగజార్చాయి. ద్రవిడ వర్సిటీ సర్టిఫికెట్లు అంటేనే పలు రాష్ట్రాల్లో అప్పట్లో ప్రవేశాలు లభించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దూరవిద్య విధానంలో ప్రవేశాలు తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. తదనంతరం అధికారంలో వచ్చిన తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా వచ్చిన నిధులతో వర్సిటీ అధికారులు తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు సర్దుబాటు చేసేవారు. గత వైఎస్సార్సీ పాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు అధికమయ్యాయి. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వర్సిటీలో సమ్మె చేపట్టారు. ఓసారి ఆర్నెల్ల వేతనాలకు, మరోమారు ఏడాది కాలం వేతనాలకు తాత్కాలిక ఉద్యోగులు విధులు నిర్వహిస్తూనే సమ్మెను కొనసాగించారు. కాగా వేతనాలు అందక సుమారు ముప్పై మంది ఉద్యోగులు సెలవు పెట్టారు. ఈ నేపథ్యంలో మరలా సిఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు తాత్కాలిక ఉద్యోగులకు 2.86కోట్ల మేర నిధులను వేతనాల రూపంలో మంజూరు చేశారు. అయితే వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల సమస్యపై ఉన్నతాధికారులు నియమించిన కమిటీ ఇక్కడ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ విసి ఆచార్య షావలిఖాన్, తిరుపతి ఎస్వీయు మాజీ డిఆర్ వరదరాజులు శనివారం వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి వర్సిటీ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్‌లతో చర్చించారు. కాగా వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం గతంలోనే కేవలం 28మందికి మాత్రమే అనుమతులు ఇచ్చిందనే విషయం వెలుగుచూసింది. అయితే ప్రస్తుతం 224మంది పనిచేస్తున్న నేపథ్యంలో వీరిలో ఇంకా ఎంతమంది ఉద్యోగులు వర్సిటీకి అవసరం అనే అంశంపై కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఎంతమందిని కొనసాగిస్తారనే ఉత్కంఠత నెలకొంది.అయితే ముమ్ముందు రాష్ట్ర ప్రభుత్వం ద్రవిడ వర్సిటీకి అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుతో పాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులు ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉండడంతో పాటు వర్సిటీకి అనుబంధంగా కొన్ని కళాశాలలను గుర్తించనున్న నేపథ్యంలో మిగతా తాత్కాలిక ఉద్యోగులకు కూడా అక్కడే అవకాశం ఉంటుందని ఈనేపథ్యంలో ప్రభుత్వం తమను కూడా యధావిధిగా కొనసాగించి న్యాయం చేస్తుందని తాత్కాలిక ఉద్యోగులు భావిస్తున్నారు.

రైల్వేస్టాండింగ్ కమిటీ ఛైర్మన్, ఎంపికి ఘనస్వాగతం

శ్రీకాళహస్తి, నవంబర్ 3 ప్రభాతవార్త : రైల్వేస్టాండింగ్ కమిటీ ఛైర్మన్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం.రమేష్‌కు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ విన్నవించారు. ఆదివారం శ్రీకాళహస్తికి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ఆయనకు కోలా.ఆనంద్ ఆధ్వర్యంలో ఘనసత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా కోలా.ఆనంద్ మాట్లాడుతూ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌లో వందేభారత్‌రైలు, జన్మభూమి ఎక్స్‌ప్రెస్ వంటి ప్రధాన రైళ్ళను ఆపేవిధంగా చర్యలుతీసుకుంటే శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసే భక్తులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. అనంతరం ఎంపి డాక్టర్ సిఎం.రమేష్, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్‌లను శ్రీకాళహస్తీశ్వరాలయ శేషవస్త్రంతోను, గజమాలతో సత్కరించారు. నియోజకవర్గంలో ఉన్న శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు రాచగున్నేరి, మామండూరు రైల్వేస్టేషన్‌లో సదుపాయాలు, ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సుదీర్ఘంగా ఎంపితో చర్చించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రయ్య నాయుడు, జయచంద్రనాయుడు, మిన్నల్‌రవి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటిగోపాల్, కూనాటి నాగరాజు, శ్యాంచంద్, గెహ్లోట్, టిడిపి బి.చంద్రారెడ్డి, రాజరాయల్, భరత్‌కుమార్, ఎం.సుబ్రమణ్యంరెడ్డి, సజ్జలహరీష్ ఆర్.హరీష్‌రెడ్డి రమణారెడ్డి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, జనం కోసం వేణు, రాము, ఆకులదిలీప్, దేవుళ్ళ రమణ, గురవయ్య, శ్రీను, నాని, అబ్దుల్లా, ప్రదీప్, సంజు, సుబ్బ తదితరులు పాల్గొన్నారు.